
మనం
కడప | అన్నమయ్య


## రాజ్యసభ సభ్యునికి ఘన సత్కారం

**రాజంపేట పార్లమెంట్ సమన్వయకర్త అతి కారి కృష్ణ**



సిద్ధవటం జూన్ 12(మనం న్యూస్)
రాజ్యసభ సభ్యుడు సాన సతీష్ కు జనసేన పార్టీ రాజంపేట పార్లమెంట్ సమన్వయకర్త అతి కారి కృష్ణ ఘనంగా శాలవుతో సత్కరించి పుష్పగుచ్ఛం సమర్పించారు ఈ సందర్భంగా ఆయన శుక్రవారం మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో మాట్లాడుతూ రెండేళ్ల కూటమి విజయోత్సవం సభ విజయవంతం అయిందని గత ఐదేళ్ల ప్రభుత్వంలో రాష్ట్రాన్ని విధ్వంసం సృష్టించి అభివృద్ధి జరగకుండా ఏపీ రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అమరావతి అభివృద్ధి నడుస్తుందని తెలిపారు కూటమి పార్టీలో రాజ్యసభ సభ్యులుగా ఎన్నికైన సాన సతీష్ కు ఘనంగా సత్కారం చేశామన్నారు ప్రజా సమస్యల పరిష్కార దిశగా కూటమి పార్టీ పనిచేస్తుందన్నారు ఈ కార్యక్రమంలో జనసేన నేతలు పాల్గొన్నారు






# సుపరిపాలన - స్వర్ణాంధ్రప్రదేశ్ 2ఏళ్ల విజయోత్సవ సభలో ముక్కా రూపానందరెడ్డి

## పలు మంత్రులను కలిసిన ముక్కా రూపానంద రెడ్డి

రైల్వేకోడూరు, జూన్ 12, మనం న్యూస్
తిరుపతిలో శుక్రవారం జరిగిన ఎన్డీఏ రెండేళ్ల విజయోత్సవ సభలో రైల్వేకోడూరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి పాల్గొనడం జరిగింది, ముక్కా రూపానంద రెడ్డి సభకు విచ్చేసినటువంటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రులు మరియు కేంద్ర మంత్రివర్యులన ఇన్చార్జులను ఆప్యాయంగా పలకరించి , మర్యాదపూర్వకంగా కలిసి కూటమి విజయానికి బాటలు వేసిన క్షణాలను గుర్తు చేసుకోవడం జరిగింది.

ఈ సందర్భంగా ముక్కారూపానంద రెడ్డి మాట్లాడుతూ తిరుపతిలో జరిగిన అతిరథ మహారథుల సమక్షంలో జరిగిన సభలో నేను కూడా పాల్గొనడం చాలా అదృష్టంగా భావిస్తున్నానని ఎందుకంటే గత ప్రభుత్వం చేసినటువంటి దారుణాలకు ప్రజలు ఎన్డీఏ కూటమి వైపు చూసి తమ అభిప్రాయాన్ని ఓటు రూపంలో చూపించి 2024వ సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఒక నూతన వరవడికి శ్రీకారం చుట్టిన సందర్భంగా ఆ యొక్క విజయం నేటికీ రెండు సంవత్సరాలు పూర్తయి సుస్థిర పాలన అందిస్తున్న నే సందర్భంగా మన భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ , ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం వర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ , మంత్రివర్యులు నారా లోకేష్ , బిజెపి రాష్ట్ర అధ్యక్షులు టీవీఎస్ మాధవ్ ల నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు సమపాలల్లో అందించి ముందుకు నడుస్తున్న నేపథ్యంలో ఈ సభ ఇంత విజయవంతం కావడం చాలా ఆనందంగా ఉందని ఆయన ఈ సందర్భంగా తెలియజేస్తూ,ఈ సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్క ఎన్డీఏ కూటమి నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

# చిన్నకొత్తపల్లి పాఠశాల అప్‌గ్రేడ్‌పై తల్లిదండ్రుల ధర్నా




## డీఈఓ హామీతో ఆందోళన విరమణ

**సోమవారం నాటికి ప్రాథమికోన్నత పాఠశాలగా మార్పు ప్రక్రియ పూర్తి చేస్తామని భరోసా**

ఒంటిమిట్ట జూన్ 12(మనం న్యూస్)
పాఠశాలల హేతుబద్ధీకరణలో భాగంగా గత విద్యా సంవత్సరంలో ప్రాథమికోన్నత పాఠశాలను ప్రాథమిక పాఠశాలగా మార్చిన నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకుని, చిన్నకొత్తపల్లి పాఠశాలను తిరిగి ప్రాథమికోన్నత పాఠశాలగా అప్‌గ్రేడ్ చేయాలని కోరుతూ విద్యార్థుల తల్లిదండ్రులు గురువారం ఉదయం పాఠశాల ఆవరణలో ధర్నా నిర్వహించారు. డీఈఓ గతంలో ఇచ్చిన హామీ అమలు కాకపోవడంతో గ్రామస్తులు, తల్లిదండ్రులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళితే, 2025--26 విద్యా సంవత్సరానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పాఠశాలల హేతుబద్ధీకరణలో భాగంగా చిన్నకొత్తపల్లి ప్రాథమికోన్నత పాఠశాలను ప్రాథమిక పాఠశాలగా మార్చారు. ఈ నిర్ణయంపై గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ 2025 జూన్ 17న భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఆ సమయంలో జిల్లా విద్యాశాఖ అధికారి షంషుద్దీన్ పాఠశాలను సందర్శించి, గ్రామ ప్రజల అభ్యర్థనను పరిగణనలోకి తీసుకుని పాఠశాలను తిరిగి ప్రాథమికోన్నత పాఠశాలగా మారుస్తామని, చిన్నకొత్తపల్లి పాఠశాలను వ్యక్తిగతంగా దత్తత తీసుకుని అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అయితే 2025--26 విద్యా సంవత్సరం ముగిసి, 2026-27విద్యా సంవత్సరం ప్రారంభమైనప్పటికీ పాఠశాల హోదాలో ఎలాంటి మార్పు జరగకపోవడంతో తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామంలోని విద్యార్థులు సమీప ప్రాంతాలకు వెళ్లి చదువుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ముఖ్యంగా బాలికలు, చిన్నారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు ఇచ్చిన హామీలు కేవలం మాటలకే పరిమితమయ్యాయని ఆరోపిస్తూ పాఠశాల వద్ద ధర్నాకు దిగారు. సమాచారం అందుకున్న ఒంటిమిట్ట మండల విద్యాశాఖ అధికారి బ్రహ్మయ్య వెంటనే పాఠశాల వద్దకు చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి షంషుద్దీన్‌తో ఫోన్‌లో మాట్లాడి తల్లిదండ్రుల ఆందోళనను వివరించారు. దీనికి స్పందించిన డీఈఓ, చిన్నకొత్తపల్లి పాఠశాలను తిరిగి ప్రాథమికోన్నత పాఠశాలగా మార్చేందుకు అవసరమైన అన్ని ప్రతిపాదనలు, పరిపాలనా చర్యలు ఇప్పటికే పూర్తి చేశామని, ప్రస్తుతం తుది ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. సోమవారం నాటికి ఈ ప్రక్రియ పూర్తవుతుందని, అధికారిక ఉత్తర్వులు వెలువడే అవకాశముందని హామీ ఇచ్చారు. డీఈఓ స్పష్టమైన భరోసా ఇవ్వడంతో తల్లిదండ్రులు, గ్రామస్తులు తమ ఆందోళనను విరమించారు. హామీ మేరకు చర్యలు తీసుకోకపోతే మరింత ఉధృతంగా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ సందర్భంగా పలువురు గ్రామ పెద్దలు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో విద్యా సౌకర్యాలను తగ్గించడం వల్ల విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతింటుందని పేర్కొన్నారు. విద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు త్వరితగతిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు కొత్తపల్లి బొబ్బిలి రాయుడు, సుబ్బరాయుడు, భాస్కర్, విజయరామయ్య, అశోక్, మధు, పాఠశాల చైర్మన్ చైతన్య, సుబ్బయ్య, వెంకటసుబ్బయ్య, అనూష, గౌతమి, జయలక్ష్మి, రాణి, గౌరీతో పాటు పెద్ద సంఖ్యలో మహిళలు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.







## జిల్లా కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన అసిస్టెంట్ కలెక్టర్లు

కడప, జూన్ 12 (మనం న్యూస్) క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా జిల్లాకు వచ్చిన ఎనిమిది మంది అసిస్టెంట్ కలెక్టర్లు జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరిని మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. రాష్ట్రంలోని వివిధ ప్రాముఖ్యత కలిగిన ప్రాంతాల క్షేత్ర స్థాయి పర్యటనలో భాగంగా శుక్రవారం జిల్లాలోని సుప్రసిద్ధ పర్యాటక కేంద్రం గండికోటను సందర్శించిన అసిస్టెంట్ కాలెక్టర్ల బృందం.. అనంతరం రాష్ట్రానికే స్ఫూర్తిగా జిల్లా కలెక్టర్ వినూత్న అవిష్కరణతో అమలులోకి వచ్చిన స్మార్ట్ కిచెన్ వ్యవస్థను ప్రత్యక్షంగా పరిశీలించారు. అందులో భాగంగా ఎర్రగుంట్ల స్మార్ట్ కిచెన్ భవనాన్ని పరిశీలించారు. మధ్యాహ్నం కడపలో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరిని ఆయన బంగ్లాలో మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దంపతులు వారితో కలిసి మధ్యాహ్న విందును చేసి.. చక్కటి ఆతిథ్యం అందించారు. శిక్షణలో భాగంగా.. పరిపాలన సంబంధిత అంశాలపై జిల్లా కలెక్టర్ నుండి పలు సూచనలు, సలహాలను స్వీకరించిన అసిస్టెంట్ కలెక్టర్లు కడప జిల్లా చారిత్రక వైభవానికి ఫిదా అయ్యామని ఇక్కడి పర్యాటక వనరులు, ఇక్కడి ప్రజల స్వభావం, జీవనశైలి మమకారం మేళవించినట్లుందని సంతోషం వ్యక్తం చేశారు. మొదటిసారిగా జిల్లాకు వచ్చిన అసిస్టెంట్ కలెక్టర్లకు చిరు కానుకను అందజేసి సత్కరించారు. కాగా చక్కటి ఆతిథ్యం అందించిన జిల్లా కలెక్టర్ దంపతులకు వారు ధన్యవాదాలు తెలియజేసారు.

సాయంత్రం జిల్లాలోని చారిత్రక, పురాతన శ్రీ ఒంటిమిట్ట కోదండరామ స్వామి ఆలయంలను సందర్శించిన అసిస్టెంట్ కలెక్టర్ల బృందం.. జిల్లాలో పర్యటనను ముగించుకుని వెళ్లారు. క్షేత్రస్థాయి పర్యటనకు వచ్చిన వారిలో.. అసిస్టెంట్ కలెక్టర్లు.. సిహెచ్. శ్రవణ్ కుమార్ రెడ్డి, (ఏలూరు), హరిఓం పాండ్య (శ్రీకాకుళం), జిల్లా ఆదిత్య శర్మ (తూర్పుగోదావరి), నమ్రత్ అగర్వాల్ (కృష్ణా), పవన్ తేజ ఏఆర్ (ఎస్పీఎస్ నెల్లూరు), ప్రియా (కాకినాడ), సుయాస్ కుమార్ (అనంతపురం), వెంకటేష్ బన్న (చిత్తూరు) ఉన్నారు. ఈ కార్యక్రమంలో వారివెంట జిల్లా పర్యాటక శాఖ అధికారి సురేష్ కుమార్, స్మార్ట్ కిచెన్స్ జిల్లా నోడల్ అధికారి జోయల్ విజయ్ కుమార్, రెవెన్యూ అధికారులు తదితరులు ఉన్నారు.

# ఓఎన్‌జిసికి ఏపీఎండిసి సంస్థ ద్వారా పౌడర్ సరఫరా చేయాలి

**సరఫరా చేయడం ద్వారా ఏపీఎండిసి సంస్థ కు ఆదాయం పెరుగుతుంది**

**ఎంప్లాయిస్ యూనియన్ సమావేశంలో పోకూరు మురళి**




ఓబులవారిపల్లి,, జూన్ 12, మనం న్యూస్
తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గ పరిధిలోని ఓబులవారిపల్లి మండలం మంగంపేట ఏపీఎండీసీ అడ్మినిస్ట్రేషన్ ఆఫీస్ వద్ద ఏఐటీయూసీ జెండా ప్రాంగణంలో ఏపీఎంసీ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి పోకూరి మురళి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఏపీఎంసీ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి పోకూరు మురళి మాట్లాడుతూ ఏపీఎండిసి నందు పనిచేయు కార్మికుల సమస్యలు సంవత్సరాల తరబడి పెండింగ్లో ఉన్నాయని వాటి పరిష్కారం కొరకు యాజమాన్యం తోను అసిస్టెంట్ లేబర్ కమిషనర్ తోను పలుమార్లు చర్చలు జరిపినా యాజమాన్యం దాటవేత ధోరణి అవలంబిస్తున్నది అని, సంస్థ అభివృద్ధి కొరకు ఇల్లు భూములు ఇచ్చి 18 సంవత్సరాలుగా ఔట్సోర్సింగ్ ట్రైనింగ్ పద్ధతిలో పనిచేయు కార్మికులను ఖాళీగా ఉన్నటువంటి రెగ్యులర్ పోస్టుల్లో భర్తీ చేస్తామని చెప్పడం జరిగినది. ఇప్పటివరకు దానిమీద సరైన స్పందన లేదు. రెగ్యులర్ కార్మికులకు దాదాపు మూడు సంవత్సరాల నుండి ప్రమోషన్లు ఇవ్వడం లేదు. ప్రమోషన్ పోస్టులు ఉన్నా కూడా అక్కడే పని చేయు రెగ్యులర్ కార్మికులు చాలా బాధ పడుతున్నారు. ఏపీఎండిసి యాజమాన్యం వారు సంస్థ అభివృద్ధి కోసం ఇల్లు భూములు ఇచ్చి ఉద్యోగం పొంది అనారోగ్యంతో చనిపోయిన కార్మికుల కుటుంబాల్లో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించేవారు. రెండు సంవత్సరాల నుండి చనిపోయిన కార్మిక కుటుంబాల్లో ఉద్యోగం ఇవ్వకపోవడంతో ఆ కుటుంబాలు ఇప్పుడు ఆర్థికపరమైన సమస్యలతో ఉక్కిరి బిక్కిరి అవుతున్నాయి. చనిపోయిన కుటుంబాలకు ఏపీఎండీసీ సంస్థ 10 లక్షలు ఇన్సూరెన్స్ చేయించడం జరిగినది. 2023-2024 సంవత్సరంలో చనిపోయిన కార్మికులకు మాత్రం డెత్ ఇన్సూరెన్స్ పెండింగ్ లో ఉన్నది. పెండింగ్ లో ఉన్న డెత్ ఇన్సూరెన్స్ ఇచ్చి ఆ కుటుంబాల్ని ఆదుకోవాలి. ఏపీఎండిసి నందు ఐదు సంవత్సరాలు పనిచేసే చనిపోయిన కార్మికులకు, 18 సంవత్సరాలు పనిచేసి రిటైర్డ్ అయిన కార్మికులకు గ్రాట్యుటీ అమౌంట్ ఇవ్వడం లేదు. ఏదైనా సంస్థలో ఐదు సంవత్సరాలు పని చేసి ఉంటే వారికి గ్రాట్యుటీ ఇవ్వాలని చట్టంలో ఉన్న కానీ అమలు పరచడం లేదు. ప్రతి సంక్రాంతి పండగకు గిఫ్ట్ అమౌంట్ ఇచ్చేవారు. రెండు సంవత్సరముల నుండి గిఫ్ట్ అమౌంట్ ఇవ్వకుండా ఆపి ఉన్నారు. ప్రస్తుతం మైన్స్ నందు ఏ మరియు బి ఖనిజ నిక్షేపాలు తక్కువ గాను సి గ్రేడ్ ఖనిజ నిక్షేపాలు ఎక్కువగా ఉన్నవి. లోగ్రేడ్ ఖనిజమైన సి మరియు డి ఖనిజాన్ని హైగ్రేడ్ ఖనిజంగా మార్చే బెనిఫిసియేషన్ ప్లాంట్ ఏర్పాటుచేసి మంగంపేట బ్రాంచ్ ని మరియు సంస్థను అభివృద్ధి చేయాలి..గతంలో ఏపీఎండిసి సంస్థ ఓఎన్ జిసి కంపెనీకి పౌడర్ సప్లై చేయడంతో సంస్థ కు ఆదాయం చేకూరడం జరిగినది. ఓఎన్ జిసి కంపెనీకి ఏపీఎండిసి వారే పౌడర్ సప్లై చేసి సంస్థకు ఆదాయం వచ్చేలా చేయాలి. కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించకపోతే ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఎంప్లాయిస్ యూనియన్ ఏఐటీయూసీ గా తెలియజేస్తున్నాము అని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఏపీఎంసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు బత్తల హరి, పుల్లగంటి బాలు, నారదాసు మణికంఠ, గుంటా భానుప్రకాష్, నోసిన నరసింహులు, పసుపులేటి సురేష్ బాబు, కొట్టెడి సాయి, గ్రందే మణికంఠ, దండు సురేష్ బాబు, గుంటిగోగుల నరసింహాచారి, చౌడవరం సురేష్ బాబు, పసుపులేటి సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

# మానవత్వంచాటుకున్న టీడీపీనే తమంద శ్రీను

పుల్లంపేట జూన్12(మనంన్యూస్): రాజకీయ కార్యక్రమాల హడా విడిలోనూ ఓ టీడీపీ నేత తనలోని మానవత్వాన్ని చాటుకున్నారు. ప్రమాదానికి గురై ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఓ వ్యక్తిని సకాలంలో ఆసుపత్రికి చేర్చి ప్రాణదాతగా నిలిచారు.ప్రమాద వివరాల్లోకి వెళితే.. తిరుపతిలో జరుగుతున్న ఎన్డీఏ విజయోత్సవ సభకు హాజరయ్యేందుకు టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మంద శ్రీనివాసులు (మంద శ్రీను) ఈరోజు కారులో తిరుపతికి బయలుదేరారు. ఈ క్రమంలో పుల్లంపేట సమీపంలోని అప్పయ్యరాజు పేట వద్ద ఒక కారు ఘోరంగా ఢీకొనడంతో ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. ఒళ్లంతా రక్తసిక్తమై, రోడ్డుపై ఆ వ్యక్తి ప్రాణాలకై విలవిలలాడుతున్నాడు. స్పందించిన నేత.. సకాలంలో వైద్యం,అటుగా వెళ్తున్న మంద శ్రీనివాసులు ఆ దారుణ దృశ్యాన్ని చూసి తీవ్రంగా చలించిపోయారు.




## రక్తపుమడుగులో ఉన్న వ్యక్తికి సకాలంలో సహాయం

క్షణం కూడా ఆలస్యం చేయకుండా వెంటనే తన వాహనాన్ని ఆపి, స్థానిక పోలీసులకు మరియు 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. అంబులెన్స్ వచ్చే వరకు అక్కడే ఉండి, గాయపడిన వ్యక్తిని సురక్షితంగా, సకాలంలో ఆసుపత్రికి తరలించేలా దగ్గరుండి అన్ని ఏర్పాట్లు చేశారు. తీరిక లేని షెడ్యూల్ ఉన్నప్పటికీ, తోటి మనిషి ప్రాణాన్ని కాపాడటమే ప్రథమ కర్తవ్యంగా భావించి మంద శ్రీను వ్యవహరించిన తీరుపై స్థానికులు మరియు పార్టీ శ్రేణుల నుండి అభినందనలువ్యాక్తమవుతున్నాయి. ఆయన చూపిన మానవత్వాన్ని పలువురు కొనియాడుతున్నారు.

## ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు

ప్రొద్దుటూరు జూన్ 13 మనం న్యూస్ : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తైన సందర్భంగా ప్రొద్దుటూరులో వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో శుక్రవారం భారీ నిరసన నిర్వహించారు. వైఎస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి నేతృత్వంలో వేలాది మంది పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. మున్సిపల్ పార్కు నుంచి ఎమ్మార్వో కార్యాలయం వరకు నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న వారు ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందని ఆరోపిస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వైఎస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.

రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు మందగించాయని, ఉన్న సంక్షేమ పథకాలను కూడా బలహీన పరుస్తూ ప్రజలపై భారాన్ని మోపుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగ అవకాశాలు తగ్గిపోవడం, నిరుద్యోగ సమస్య పెరుగుతుం డటం పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం చూపుతోందని అన్నారు. ప్రజలకు మోసం చేసే విధంగా పాలన కొనసాగిస్తే ప్రజలు తగిన సమయంలో తగిన సమాధానం చెబుతారని హెచ్చరించారు. ప్రజా ఉద్యమాలు మరింత బలపడతాయని, ప్రజల హక్కుల కోసం వైఎస్సార్సీపీ పోరాటం కొనసాగుతుం దని స్పష్టం చేశారు. ర్యాలీ అంతటా కార్యకర్తలు ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ముందుకు సాగారు. కార్యక్రమంలో పార్టీకి చెందిన పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డిపై అసత్య ఆరోపణలు మానుకోవాలి




ప్రొద్దుటూరు: మనం న్యూస్ జూన్ 12 :
తెలుగుదేశం పార్టీ నాయకుడు కొండారెడ్డి శుక్రవారం ఆయన స్థానిక నెహ్రూ రోడ్డులోని టిడిపి కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ వ్యవహారానికి ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డికి ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. హౌసింగ్ పథకం కోసం కేటాయించిన 271 టన్నుల ఇనుములో దాదాపు 268 టన్నులు కనిపించకుండా పోయాయని, ఈ అంశంపై ఇప్పటికే అధికారిక విచారణ ప్రారంభమైందన్నారు. అసలు ఇనుము కొనుగోలు చేశారా లేదా కొనకుండానే బిల్లులు చెల్లించారా అనే అంశాలు విచారణలో తేలనున్నాయని పేర్కొన్నారు.

ఈ అక్రమాలు వెలుగులోకి రావడానికి ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి చేసిన ప్రయత్నాలే కారణమని చెప్పారు. గోడౌన్‌ను తెరిచి తనిఖీ చేయాలని పలుమార్లు అధికారులను కోరినా స్పందించలేదని, చివరకు గోడౌన్ తెరిచినప్పుడు ఇనుము లేదనే విషయం బయటపడిందన్నారు. మున్సిపల్ పాఠశాల గోడను పగులగొట్టి ఇనుము దొంగిలించారనే ఆరోపణలను ప్రస్తావిస్తూ, తాను చేపట్టిన నిర్మాణ పనులు మార్చి 2024 నాటికే పూర్తయ్యాయని, ఎన్నికల సమయంలో నిర్మాణం చేపట్టారన్న ఆరోపణలు అవాస్తవమన్నారు. జగనన్న కాలనీల భూముల కొనుగోలు వ్యవహారంలోనే అసలు భారీ కుంభకోణం జరిగిందని కొండారెడ్డి ఆరోపించారు. సుమారు 480 ఎకరాల భూములను తక్కువ ధరకు కొనుగోలు చేసి ప్రభుత్వా నికి అధిక ధరలకు విక్రయించారని, రూ.162 కోట్ల లావాదేవీల్లో దాదాపు రూ.80 కోట్ల మేర అక్రమాలు జరిగాయని విమర్శించారు. వేలాది ఇళ్ల నిర్మాణం పేరుతో ఇనుము, సిమెంట్, ఇసుక, తలుపులు, కిటికీలు, విద్యుత్ సామగ్రి వంటి వస్తువులు సరఫరా అయ్యాయని, అవన్నీ ఏమయ్యాయో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

హౌసింగ్ పథకంలో జరిగిన అక్రమాలపై సమగ్ర విచారణ జరిగితే పూర్తి నిజాలు వెలుగులోకి వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి ఘంటసాల వెంకటేశ్వర్లు, కార్యదర్శి తలారి పుల్లయ్య, వాల్మీకి కార్పోరేషన్ డైరెక్టర్ నాగరాజు, సీనియర్ నాయకులు ఈ.వి. సుధాకర్ రెడ్డి, రసూల్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.



## పొద్దుతిరుగుడు పంటలను పరిశీలించిన ఎం.ఏవో

ముద్దనూరు, జూన్, 12, (మనంన్యూస్ ): మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామంలో రైతులు సాగుచేసిన పెద్ద తిరుగుడు పంటలను మండల వ్యవసాయ అధికారి వెంకటకృష్ణారెడ్డి శుక్రవారం పరిశీలించి రైతులకు తగు సూచనలు సలహాలు చేశారు. మండలంలో సుమారు 120 ఎకరాలలో రైతులు వేసవి పంటగా పొద్దుతిరుగుడు పంటను సాగు చేశారని, వేసవిలో అధిక ఉష్ణోగ్రతలు ఉండటం వలన రసం పీల్చే పురుగుల ఉధృతి అధికంగా ఉంటుందని ఆకుల అడుగు భాగాన తెల్లదోమ, పచ్చ దీపపు పురుగులు, తామర పురుగులు మొదలగు రసం పీల్చే పురుగులు ఆశించి ఉన్నాయని రైతులకు సూచించారు. రసం పీల్చే పురుగుల ఉధృతి అధికం అయితే ఆకుల్లో రసాన్ని పీల్చడం వలన పంట మొత్తం గిడసి బారిపోతుందని రైతుల అప్రమత్తంగా మెలిగి సమగ్ర యాజమాన్య పద్ధతులను అనుసరిస్తే మంచి ఫలితాలను ఆశించవచ్చు అన్నారు . రసం పీల్చే పురుగుల ఉధృతి కనిపించిన వెంటనే పసుపు రంగు జిగురు అట్టలను పొలం లో పంట కంటే ఒక అడుగు ఎత్తులో ఏర్పాటు చేయడం వలన దోమల ఉధృతిని నివారించవచ్చునని సూచించారు. అనంతరం రైతులకు పాడిపంటల మాసపత్రిక పుస్తకాలను అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సిబ్బంది సందీప్ కుమార్, రైతులు పాల్గొన్నారు.

## చలో తిరుపతి కార్యక్రమానికి తరలిన టీడీపీ శ్రేణులు



సిద్ధవటం జూన్ 12(మనం న్యూస్) ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో, మంత్రి నారా లోకేష్ మార్గదర్శకత్వంలో, రాజంపేట ఇంచార్జ్ జగన్ మోహన్ రాజు ఆధ్వర్యంలో సిద్ధవటం మండలం నుంచి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున “చలో తిరుపతి” కార్యక్రమానికి బయలుదేరారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు పార్టీ శ్రేణులు తరలివెళ్లారు.ఈ సందర్భంగా పార్లిమెంట్ ఉపాధ్యక్షులు నాగముని రెడ్డి మాట్లాడుతూ రెండు సంవత్సరాలలో కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధి, పారదర్శక పాలనకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. సంక్షేమ పథకాల ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ ఫలాలు అందేలా కృషి చేయడం కూటమి ప్రభుత్వ విజయాలలో ముఖ్యమైనవని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ ఉపాధ్యక్షులు నాగ ముని రెడ్డి, మండల అధ్యక్షులు రాజశేఖర్ యాదవ్, రాజా నాయుడు, చెంచయ్య నాయుడు, నగేష్ నాయుడు, శ్రీను, మాజీ సర్పంచ్ ఓబులయ్య,సుబ్బా రెడ్డి, మచుపల్లి సుబ్బా రెడ్డి, నాగభూషణం నాయుడు వెంకట సుబ్బయ్య, శంకర్ శ్రీను కార్యకర్తలు పాల్గొన్నారు

## సిద్ధవటం అటవీ ప్రాంతంలో కూంబింగ్





సిద్ధవటం జూన్ 12 (మనం న్యూస్): సిద్ధవటం ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని అటవీ ప్రాంతంలో కూంబింగ్ నిర్వహిస్తున్నామని సిద్ధవటం రేంజర్ కళావతి తెలిపారు మండల కేంద్రమైన సిద్ధవటం అటవీశాఖ కార్యాలయంలో ఆమె శుక్రవారం మాట్లాడుతూ సిద్ధవటం ఫారెస్ట్ రేంజ్ పరిధి గొల్లపల్లి, మద్దూరు బిట్ అటవీ అనుమానిత ప్రదేశాలలో కడప డీఎఫ్ఓ వినీత్ కుమార్ ఆదేశాలతో శుక్రవారం విస్తృతంగా అణువణువునా కూంబింగ్ నిర్వహించామని కొండ సంపద కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు అటవీ ప్రాంతాలు పచ్చదనంతో ఉండేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని గ్రామీణ ప్రాంతాలలో ఎవరైనా కొత్త వ్యక్తులు సంచరిస్తే సమాచారం తెలపాలని సూచించారు ఈ కార్యక్రమంలో డిఆర్ఓ, మత్తర్ భాష, ఎఫ్ బి ఓ లు, మధు, మౌనిక ఎఫ్ ఎస్ ఓ సురేష్ బాబు, ఏబీవో హైమావతి తదితర ఫారెస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

## పెనగలూరు , చిట్వేలు, పుల్లంపేట మండలముల పరిధిలో విద్యుత్ సరఫరా అంతరాయం


పుల్లంపేట జూన్ 12 (మనం న్యూస్): 33 కేవీ తిమ్మయ్యగారిపల్లి, చిట్వేలు, రెడ్డిపల్లి ఫీడర్లల పరిధిలో నిర్వహణ పనుల కారణంగా శనివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు చిట్వేలు విద్యుత్ శాఖ ఐజుజు బాలాజీ గారు తెలిపారు. ఫీడర్ పరిధిలో లిచెట్ల కొమ్మల తొలగింపు అడవి మొక్కల తొలగింపు అలాగే అవసరమైతే జంపర్ రిక్టిఫికేషన్ పనులు చేపట్టనున్నట్లు వెల్లడించారు. విద్యుత్ సరఫరా వ్యవస్థను మరింత మెరుగుపరచడం, అంతరాయాలను నివారించడం మరియు వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించడమే ఈ పనుల ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.

# మానవత్వం చాటుకుంటున్న డా. దొండ్లవాగు వేణుగోపాల్





చిట్వేలి జూన్ 12(మనం న్యూస్)
మానవత్వాన్ని తట్టి లేపే ప్రతి క్రియ సమాజ హితాన్నే కోరుతుంది. ఒకరి ప్రాణాన్ని కాపాడే ప్రక్రియ రక్తదానం ఒక కుటుంబాన్ని కాపాడ్డమే కాక ఆ కుటుంబంలో చిరునవ్వులు పూయిస్తుంది. అంత ప్రాముఖ్యతను పొందిన రక్తాదాన ప్రక్రియను గత 33 సంవత్సరాలుగా అలుపెరగక అవిచ్చినంగా కొనసాగిస్తూ ఇప్పటికి 113 పర్యాయాలు రక్తదానం చేసిన డా. దొండ్లవాగు. వేణుగోపాల్ మన మధ్యే వున్నారు. అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలానికి చెందిన డా వేణుగోపాల్ తన తల్లికి శస్త్ర చికిత్స సమయంలో అవసరమైన రక్తం దొరకక తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఆ సమయంలో రక్త దానం అవసరాన్ని గుర్తించారు,తను పడిన ఇబ్బందులు మరొకరు పడకూడదని రక్తదానం చేయడం మొదలు పెట్టి ప్రతి 90రోజులకోమారు ఇస్తూ ఇప్పటి వరకు 113 పర్యాయాలు రక్తదానం చేశారు..... చేస్తూనే వున్నారు. రక్తదానం గురించి అతని మాటల్లో వినాలంటే అది సామాజిక బాధ్యత అంటారు. నాగరికత చెందిన, అభివృద్ధి చెందిన నేటి సమాజంలో రక్తం దొరకక ప్రతి 2 నిమిషాలకు ఒకరు చనిపోవడం అనాగరికత కు నిదర్శనం అంటారు. రక్తదానం చేయడం ద్వారా కుల, మత, ప్రాంతీయ రహిత అసమానతలు లేని సమాజాన్ని నిర్మించవచ్చు ఆని డా. వేణుగోపాల్ అంటారు. సామాజికశాస్త్రా వేత్తగా సమాజంలో రక్తదానం చేయడం పై అవగాహన కల్పిస్తూ గ్రామాల్లోని యువతను రక్తదాతలుగా మారుస్తున్నారు. ఉమ్మడి కడప జిల్లాలోనే




చిట్వేలి మండలం రక్తదాతల ఖిల్లాగ మారడం వెనుక అతని కఠోర సంకల్పం ఉంది.

**చిట్వేలికి కేంద్రమంత్రి రాక :**

డా. వేణుగోపాల్ వందోమారు రక్తదానం చేసే కార్యక్రమంలో అప్పటి కేంద్ర సోసియల్ జస్టిస్, ఎంపవర్మెంట్ మంత్రివర్యులు నారాయణ స్వామి ప్రత్యేకంగా ఢిల్లీ నుంచి వచ్చి పాల్గొనడంఒక ప్రత్యేకం. రాష్ట్ర గవర్నర్ నుంచి ప్రశంసలు పొందడం, ఉమ్మడి జిల్లా కలెక్టర్, అన్నమయ్య జిల్లా కలెక్టర్ నుంచి పలుమార్లు స్వాతంత్ర దినోత్సవ, ఘనతంత్ర ది నోత్సవాల సందర్భంగా పురస్కారాలు పొందారు. హైదరాబాద్, బెంగుళూరు, చెన్నై, విశాఖపట్నం, తిరుపతి, లోని పలు స్వచ్ఛంద సంస్థలు డా వేణుగోపాల్ రక్తదాన దీక్షను గుర్తించి సన్మానాలు చేశారు.అన్నయ్య డా. చంద్రశేఖర్, శ్రీనివాస్ లు స్ఫూర్తి నింపారని, వారి ప్రోత్సహం, మార్గ నిర్దేశం ఈ ఆవిరామర రక్తదానం కార్యక్రమానికి కారణం. రేవతి, కుమార్తె ఆకాంక్ష, కుమారుడు వేదాంష్ లు కూడా రక్త దాతలే.

**కుటుంబం రక్తదాతల నిలయం :**

డా. వేణుగోపాల్ కుటుంబం లో 14మంది అంతా రక్తదాతలే. తన అన్నయ్యలు డా చంద్ర శేఖర్, శ్రీనివాస్ స్ఫూర్తితో శ్రీమతి రేవతి తోడ్పాటుతో అవిచ్చిన్నంగా రక్తధానం చేస్తున్నారని అంటారు.ఒకే కుటుంబంలో 14 మందు క్రమం తప్పకుండా రక్తదానం చేయడం ఒక విశేషం. అమెరికా లోని చీూహు సంస్థ 2025లో ఫ్లోరిడా, టాంప లో నిర్వహించిన వేడుకలకు ఆహ్వానించడం, భారతి విశ్వ విద్యాలయం డా. వేణుగోపాల్ 113 పర్యాయాలు రక్తదానం చేయడం, రక్తదాన స్ఫూర్తిని పెంచడాన్ని గుర్తించి గౌరవ డాక్టరేట్ ని ప్రధానం చేయడం, ఇస్రో సైంటిస్ట్ నంబీ నారాయణన్ ప్రత్యేకంగా అభినందించడం తనకు మరింత బాధ్యతను పెంచిందని ఈ రక్తదాన ఉద్యమాన్ని కొనసాగిస్తూనే ఉంటానని అంటారు డా.వేణుగోపాల్.

# ఇసుక అక్రమ రవాణా అరికట్టేందుకు రహదారి పూడ్చివేత



సిద్ధవటం జూన్ 12(మనం న్యూస్) అక్రమంగా ఇసుక రవాణా జరుగుతున్న రహదారిని జెసిబి యంత్రంతో వాహనాలు వెళ్లకుండా గోతులు తీశారు మండలంలోని మాచుపల్లి గ్రామం పెన్నా నది నుండి జిల్లా కలెక్టర్ ఆదేశాలు పాటించకుండా అక్రమంగా ఇసుక రవాణా జరుగుతున్నట్లు స్థానికులు ఫిర్యాదు చేయడంతో శుక్రవారం రెవెన్యూ, మరియు పోలీస్ సిబ్బంది వాహనాలు వెళ్లకుండా గోతులు తీశారు ఈ సందర్భంగా ఏఎస్ఐ సుబ్బరామచంద్ర మాట్లాడుతూ కడప జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ ఉత్తర్వుల మేరకు జూన్, మాసం నుండి అక్టోబర్ 15 వరకు పెన్నా పరివాహ ప్రాంతాల్లో ఇసుక రవాణా జలపకూడదని ఆదేశాలు ఇచ్చారని అనుమతులు ఇచ్చిన డంపింగ్ యార్డ్ లో మాత్రమే ట్రాక్టర్లతో ఇసుక రవాణా చేసుకోవచ్చని ఎస్ ఐ హారిక ఆధ్వర్యంలో ఇసుక రవాణా జరగకుండా జెసిబి యంత్రముతో గోతులు తీశామని అక్రమంగా ఎటువంటి అనుమతులు లేకుండా పెన్నా పరివాహ ప్రాంతాల్లో అక్రమ ఇసుక రవాణా జరిగితే చర్యలు తీసుకుంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎంను కలిసిన జనసేన నాయకుడు, మాజీ నిర్మాత నార్జాల దాశరధి

రైల్వేకోడూరు, జూన్ 12, మనం న్యూస్
తిరుపతి జిల్లా రైల్వే కోడూరు జనసేన పార్టీ సీనియర్ నాయకులు, మాజీ నిర్మాత నార్జాల దాశరధి శుక్రవారం ఎన్డీఏ కూటమి రెండేళ్ల విజయోత్సవ సభ సందర్భంగా తిరుపతి నగరానికి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం వర్యులు కొణిదెల పవన్‌కళ్యాణ్‌ను తిరుపతి విమానా శ్రయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ ఆత్మీయ కలయికలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నార్జాల దాశరధిని ప్రొడ్యూసర్ ఎలా ఉన్నారు అంటూ చాలా ఆప్యాయంగా పలకరించడం జరిగింద న్నారు. ఈ సందర్భంగా దాశరథి మాట్లాడుతూ తిరుపతిలో జరిగిన ఎన్డీఏ కూటమి సభకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ



సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ ను హెలిప్యాడ్ వద్ద మర్యాదపూర్వకంగా కలిసి ఆయనతో నేను తీసిన ఆయన రెండవ సినిమా గోకులంలో సీత నాటి జ్ఞాపకాలను గుర్తుకు చేసుకొని చాలా ఆప్యాయంగా పలకరించడం అంతేకాకుండా ఆయన గెలుపొంది డిప్యూటీ సీఎం అయిన తర్వాత మొదటిసారిగా కలవడం కూడా జరిగిందని ఆయన తెలియజేశారు. ఈ కలయికలో రైల్వే కోడూరు నియోజక వర్గంలో ఇటీవల చోటు చేసుకున్న కొన్ని సంఘటనలను ఆయన దృష్టికి తీసుకుపోవడంతో సానుకూలంగా స్పందించి త్వరలో అన్ని సర్దుకుంటాయి మీరంతా కూడా చాలా సమన్వయం పాటించాలని ఆయన చెప్పినట్లు దాశరధి మీడియాకు తెలిపారు.




## చిట్వేలీ ఎన్‌సీసీ క్యాడెట్లకు బంగారు పతకాలు

### అభినందించిన ప్రధానోపాధ్యాయులు దుర్గరాజు, ఎన్సిసి అధికారి పసుపుల రాజశేఖర్

చిట్వేలీ జూన్ 12 మనం న్యూస్ ప్రతినిధి: పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిట్వేలీ ఎన్‌సీసీ క్యాడెట్లు ఈనెల 1వ తేదీ నుండి పదవ తేదీ వరకు తిరుపతి మోహన్ బాబు యూనివర్సిటీలో జరిగిన కంబైన్డ్ అన్యువల్ ట్రైనింగ్ క్యాంప్ లో ప్రతిభ కనబరిచి బంగారు పథకాలు సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు దుర్గరాజు, ఎన్సిసి ట్రూప్ కమాండర్ పసుపుల రాజశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు దుర్గరాజు మాట్లాడుతూ విద్యార్థులలో ఉన్న కృషి, క్రమశిక్షణ, అంకితభావం ఈ విజయానికి కారణమని తెలిపారు. తదుపరి ఎన్‌సీసీ అధికారి పసుపుల రాజశేఖర్ మాట్లాడుతూ, విద్యార్థులు శిక్షణలో నేర్చుకున్న నైపుణ్యాలను సమర్థవంతంగా ప్రదర్శించి ఈ ఘనత సాధించారని చెప్పారు. భవిష్యత్తులో మరిన్ని రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. పథకాలు సాధించిన వారిలో చెంజి అక్షయ, గోర్ల వైష్ణవి, దీక్ష, హర్షప్రియ, గీతిక ఉన్నారు. బంగారు పతకాలు సాధించిన క్యాడెట్లను ఉపాధ్యాయుని ఉపాధ్యా యులు, తల్లిదండ్రులు మరియు తోటి విద్యార్థులు అభినందించారు.

## ప్రైవేట్ వైద్యశాలల తనిఖీ నిర్వహించిన వైద్య అధికారులు

### వైద్య అధికారుల సూచనల మేరకే వైద్యం అందించాలి



ముద్దనూరు, జూన్, 12 (మనం న్యూస్): మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రైవేట్ వైద్యశాలలను, ప్రథమ చికిత్స కేంద్రాలను జిల్లా వైద్యాధికారుల సూచనల మేరకు శుక్రవారం స్థానిక వైద్యాధికారులు డాక్టర్ కరిష్మా శ్రీకాంత్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించి, వైద్యాధికారుల సూచనల మేరకే ప్రథమ చికిత్స కేంద్రాల సిబ్బంది వైద్యం అందించాలని పలు సూచనలు సలహాలు చేశారు. వైద్యాధికారులు సూచించిన నియమాలను ఎవరైనా ధిక్కరిస్తే వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అధికారి ప్రసాద్ యాదవ్, సూపర్వైజర్ రామారావు, వైద్య సిబ్బంది ఇందిరమ్మ, ప్రైవేట్ వైద్యశాల వైద్యులు, ఆర్ఎంపీలు పాల్గొన్నారు.

## ఒంటిమిట్ట సిఐ, యస్ఐ లకు ధన్యవాదాలు.

ఒంటిమిట్ట జూన్ 12(మనం న్యూస్) : సిద్ధవటం పెన్నా నదిలో రాళ్లు కనిపించేలా హిటాచీలు జెసిబిలు పెట్టి ఇసుకను తోడేసిన ఇసుక బకాసుర్లకు బుద్ధి వచ్చేలా అక్రమ రవాణా అరికట్టేందుకు నదిలో ఇసుక తరలించే రహదారిలో పెద్ద ఎత్తున గుంతలు తీయించిన ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ కు రాష్ట్ర మాజీ డైరెక్టర్, ఒంటిమిట్ట మాజీ సర్పంచ్, ఒంటిమిట్ట మండల టిడిపి సీనియర్ నాయకులు కొమరా వెంకట నరసయ్య ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వ నియమ నిబంధనలకు వ్యతిరేకంగా పెన్న లో ఇసుక తోడేసిన సంఘటనపై త్వరలో గ్రీన్ ట్రిబ్యునల్ కు ప్రత్యక్షంగా ఫిర్యాదు చేయనున్నట్లు కొమర వెంకట నరసయ్య తెలిపారు.

## వెన్నుపోటుకు రెండేళ్లు నిరసన ర్యాలీకి బయలుదేరిన వైసిపి



ముద్దనూరు,జూన్,12 (మనం న్యూస్) : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జమ్మలమడుగు పట్టణంలో ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి నిర్వహిస్తున్న వెన్నుపోటుకు రెండేళ్లు నిరసన కార్యక్రమానికి శుక్రవారం మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భారీగా తరలివరీ వెళ్ళినట్లు మండల వైసిపి కన్వీనర్ శ్రీధర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అబద్ధపు హామీలను నిరసిస్తూ ప్రజల పక్షాన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా పనిచేస్తుందని అన్నారు.

# ఎన్డీఏ కూటమి విజయోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న చిట్వేలీ మండల కూటమి కుటుంబ సభ్యులు



చిట్వేలి జూన్ 12 మనం న్యూస్ ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ఏర్పడి రెండు సంవత్సరాలు అయిన సందర్భంగా ఈ రెండు సంవత్సరాలలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసిన సందర్భంగా విజయోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న చిట్వేలి మండల ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, ఈ సందర్భంగా రైల్వేకోడూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్, కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి, రైల్వేకోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్, రైల్వేకోడూరు నియోజకవర్గ టిడిపి నాయకులు, యువనేత ముక్కా సాయివికాస్ రెడ్డి, చిట్వేలీ మండల టిడిపి నాయకులు రాజుకుంట నరసింహ ఆధ్వర్యంలో చిట్వేలి మండలంలో పెద్దఎత్తున ఎన్డీఏ కూటమి కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని అన్ని పంచాయతీలలో పెద్ద ఎత్తున కూటమిన్ నేతలు పాల్గొన్నారు.

